క్లుప్తంగా

30న 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కూడేరు: మండలంలోని జల్లిపల్లిలో ఈ నెల 30న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ గురువారం తెలిపారు. ఉదిరిపికొండ సచివాలయ పరిధిలోని ఉదిరిపికొండ, శివరాంపేట, ఉదిరిపికొండ తండా, జల్లిపల్లివాసులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సర్మస్ హుసేనీ్స దర్గాలో ఫాతేహాలు



అలంకరణలో స్వామి సమాధి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మస్ హుసేనీ్స స్వామి దర్గాలో గురువారం భక్తులు ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. స్వామి దర్శనార్థం ఆంధ్రా, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దర్గా పెద్దలు ఉదయం స్వామి సమాధికి గంధం పూసి నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఫాతెహాలు, ప్రార్థనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గా ఆవరణంలో కందూరీలు చేశారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: ప్రతి రైతూ భూసార పరీక్షలు చేయించుకోవాలని కేవీకే శాస్త్రవేత్త రాధాకుమారి సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవటం ద్వారా నేలలో ఉన్న సారాన్ని ముందుగానే అంచనా వేయవచ్చన్నారు. నేల స్వభావాన్ని గుర్తించేందుకు మట్టి పరీక్ష దోహదపడుతుందన్నారు. భూసార పరీక్ష తరుచూ చేయడం ద్వారా ఎరువుల వాడకంలో అనవసరపు ఖర్చులు చేయకుండా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు పొందువచ్చన్నారు. మట్టి పరీక్షల సమాచారానికి రైతులు 9052443737 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

'సెబ్' సీఐగా మురళీమోహన్‌నాయక్



రాయదుర్గం: రాయదుర్గం సెబ్ సీఐగా మురళీమోహన్‌నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటిదాకా విధుల్లో ఉండే సీఐ జయనాథ్‌రెడ్డి చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన సీఐ గురువారం విలేకరులతో మాట్లాడారు.. అక్రమ మద్యం, ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్లు రోడ్డెక్కితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏపీఓగా భాగ్యలక్ష్మి



బెళుగుప్ప: ఉపాధి పథకం ఏపీఓగా భాగ్యలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు టీఏగా ఉంటూ మండల ఇన్‌చార్జ్ ఏపీఓగా స్వాతి విధులు నిర్వహిస్తుండేవారు. పుట్లూరు మండల ఏపీఓగా ఉన్న భాగ్యలక్ష్మిని బెళుగుప్పకు జిల్లా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల నిర్వహణను సక్రమంగా చేపట్టి పర్యవేక్షిస్తానన్నారు.

ఐఎఫ్‌పీతో బోధన సులభతరం

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులతో బోధన సులభతరమైందని ఎంఈఓ-2 సాయి కృష్ణ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కమ్మూరు ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఐఎఫ్‌పీ(ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్) పని తీరును తనిఖీ చేశారు. పాఠ్యాంశాలు సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండేలా ప్రభుత్వం స్మార్ట్ టీవీలు, బైజూస్ ట్యాబ్‌లను తీసుకువచ్చిందని విద్యార్థులకు వివరించారు. పిల్లల సామర్థ్యానికి అనుగుణంగా బోధన చేసిన పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవిశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోండి



చీకలగురికిలో పప్పుశనగ పంటను క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయాధికారులు

విడపనకల్లు: రబీ పంటలకు సంబంధించి రైతులు ఈ–క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పెన్నయ్య సూచించారు. గురువారం మండలంలోని చీకలగురికిలో సర్వే నెంబర్ 209ఎలో మహానంది, బొజ్జప్ప, కరణం భార్గవి, శ్రీనివాసరావు తదితర రైతుల పొలాల్లో సాగు చేసిన పప్పుశనగ పంటను వ్యవసాయాధికారులు, ఆర్‌బీకే సిబ్బంది ఈ–క్రాప్ బుకింగ్ నమోదు చేశారు. ఈ–క్రాప్ బుకింగ్ చేసుకోకపోతే ప్రభుత్వ పథకాల లబ్ధి కోల్పోతారన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

• ఎంపీ తలారి రంగయ్య



బ్రహ్మసముద్రంలో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గంలో ఆలయ కమిటీ సభ్యులకు నిధుల పత్రం అందజేస్తున్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని అనంతపురం ఎంపీ , కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం మండలంలోని కుర్లగుండ , తీటకల్లు, రాయలదొడ్డి, యనకల్లు, బొమ్మగానిపల్లి, కన్నేపల్లి, భైరసముద్రం , నాగిరెడ్డిపల్లి, పిల్లలపల్లి, ముప్పలకుంట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ఆయన పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలన్నారు. గ్రామాల్లోని ప్రజలతో మమేకమై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీలు ప్రభావతి, బొమ్మన్న , ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, నాయకులు గంగాధరప్ప, దొణస్వామి, రేవన్న, చెలిమేపల్లి అంజినేయులు, జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ నాయక్ , మండల రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు

కళ్యాణదుర్గం: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఆర్యవైశ్యం సంఘం నాయకులు విశ్వనాథ్, సుబ్రమణ్యం, గోపి, ఈశ్వర్, అమర్, వాసులు ఎంపీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, నాయకులు దొణస్వామి, టైలర్ శీను, పరమేశ్వరప్ప, రామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

కళ్యాణదుర్గం రూరల్/బ్రహ్మసముద్రం: అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య శుక్రవారం నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించనున్నట్లు ఎంపీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. పార్టీ మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ బ్రహ్మసముద్రం మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు వేపులపర్తిలో ప్రారంభమై గుండిగానిపల్లి, భైరవానితిప్ప, వెస్ట్ కోడిపల్లి, ఎరడికెర , బ్రహ్మసముద్రం, పాలవెంకటాపురం, సంతే కొండాపురం గ్రామ పంచాయతీల్లో ఆయన పర్యటించి పార్టీ నాయకులు , కార్యకర్తలతో సమావేశం కానున్నారు.

సీఎం జగన్‌తోనే చేనేతలకు గుర్తింపు

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో చేనేత కార్మికులకు సరైన గుర్తింపు తెచ్చింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. పట్టణంలోని స్థానిక నీలకంఠేశ్వర కల్యాణ మండపంలో గురువారం వీవర్స్ అసోసియేషన్ సభ్యులతో ఎంపీ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతల బలోపేతానికి కృషి చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోళ్ల సూరి, జయం ఫణి, వీవర్స్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశులు, మల్లికార్జున, ఎల్‌ఐసీ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కళ్యాణదుర్గం రూరల్: కంబదూరు మండలంలోని మల్లీశ్వరస్వామి ఆలయ ఆవరణంలోని షెడ్ నిర్మాణం కోసం ఎంపీ నిధులు రూ.14 లక్షలను ఎంపీ రంగయ్య కేటాయించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆలయ కమిటీ సభ్యులకు కేటాయించిన నిధుల పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లూరి వెంకటేశులు, సివిల్ సప్లై మాజీ డైరెక్టర్ ములుకునూరు తిమ్మరాయుడు, కంబదూరు మాజీ ఎంపీటీసీ వెంకటప్ప, పార్టీ నాయకులు గంగాధర్, సుధీర్, మీసేవ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు గణతంత్ర వేడుకలు

రాయదుర్గం: పట్టణంలోని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద ఉదయం 8 గంటలకు గణతంత్ర దిన వేడుకలు నిర్వహించనున్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్నీ విభాగాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకుంతా హాజరై విజయవంతం చేయాలని మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు.

తక్షణసాయం పంపిణీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని దండు బసప్పవీధికి చెందిన కురుబ అజయ్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వైఎస్సార్‌బీమా కింద రూ.10 వేలు తక్షణసాయాన్ని గురువారం మృతుడి భార్య సరస్వతికి వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, 1వ వార్డు ఇన్‌చార్జ్ భీమనపల్లి దివాకర్ తదితరులు అందజేశారు. మిగతా రూ.90 వేలు నామినీ ఖాతాకు త్వరలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు, సచివాలయ సెక్రటరీ శివమూర్తి, వలంటీర్ నిసాద్ తదితరులు పాల్గొన్నారు.

సభ జయప్రదం చేయండి

రాయదుర్గంటౌన్: పట్టణంలో శుక్రవారం నిర్వహించే బహుజన రాజ్యాధికార సభను జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిందనూరు నాగరాజు కోరారు. గురువారం పట్టణంలోని భంభంస్వామి లేఅవుట్‌లో పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాయదుర్గం పట్టణంలోని తేరుబజారు వద్ద నిర్వహించే బహుజన రాజ్యాధికార సభకు తరలిరావాలన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా ముఖ్య నేతలు హాజరవుతారన్నారు.

సీసీ రోడ్ల తనిఖీ

వజ్రకరూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లను గురువారం క్వాలిటీ కంట్రోల్ డీఈఈ భరత్ ప్రకాష్‌రెడ్డి, ఏఈఈ నళిని తదితరులు తనిఖీ చేశారు అనంతరం ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని అధికారులతో సమావేశమై వివరాలు సేకరించారు. పీఆర్ ఏఈ మణిభూషన్, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ హరిష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లకు చెందిన కౌలురైతు ప్రమేష్‌కుమార్(25) అప్పులబాధ తాళలేక ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు అతడు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. మిరప పంట పెట్టుబడులు రూ.10 లక్షల వరకూ అప్పు చేశాడు. పంట దిగుబడి రాకపోవడంతో అప్పులు తీరే మార్గం కానరాక బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి జీవన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

శెట్టూరు: మండలంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని ఎస్‌ఐ రాంభూపాల్ స్వాధీనం చేసుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ వద్ద అడవిగొల్లపల్లికి చెందిన వడ్డే లక్ష్మన్న అక్రమంగా మద్యం తరలిస్తుండగా సిబ్బందితో కలసి ఆయన పట్టుకున్నారు. నిందితుడి నుంచి 192 టెట్రా ప్యాకెట్లను, ఒక ద్వి చక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి



వజ్రకరూరు మండలం కొనకొండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



రాయదుర్గంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రఘురామమూర్తి

వజ్రకరూరు/రాయదుర్గంరూరల్/కుందుర్పి: విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సూచించారు. గురువారం వజ్రకరూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుంతకల్లు పట్టణానికి చెందిన ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విభాగం సమక్షంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం పెంపొందించుకోవాలన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ నెల 31 వరకూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాంఆఫీసర్ నారాయణ, మాజీ ఎంపీపీ రామ చంద్ర, నాయకుడు లాలెప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే రాయదుర్గం రూరల్ మండలంలోని బీఎన్ హళ్లిలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్‌ను కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి ప్రారంభించారు. ప్రోగ్రాం ఆఫీసర్ దొడ్డ నాగప్ప మాట్లాడుతూ బీఎన్ హళ్లిలో ఏడు రోజుల పాటు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగరాజు, అధ్యాపకులు రవికుమార్, బాబు, రాధాకృష్ణ, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శోభ, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు, ఏఎస్ఐ భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. అలాగే కుందుర్పి మండలంలోని కరిగానిపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి,ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రకరూరు: వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీనాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ రమావత్‌దేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్ మాట్లాడారు. ఉరవకొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సభ విజయవంతమైనందుకు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మల్లెల జగదీష్, సర్పంచు మోనాలిసా, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రామాంజనేయులు, మైనార్టీ విభాగం అధ్యక్షుడు పట్టా ఖాజీపీరా తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వజ్రాయుధంతో సమానం



బొమ్మనహాళ్: ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు, సిబ్బంది



గుమ్మఘట్ట: ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బొమ్మనహాళ్: ఓటుహక్కు వజ్రాయుధంతో సమానమని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ బాలకృష్ణ, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఓటరు దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య, సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, ఆర్‌ఐ చంద్ర, రాఘవేంద్రరెడ్డి, ఖాజాహుస్సేన్ , మల్లికార్జున, కేఎం రాజు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

కణేకల్లు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్‌వలి, డిప్యూటీ తహసీల్దార్ రఘురామిరెడ్డి, ఆర్‌ఐ అశ్వర్థ నారాయణ, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు, వీఆర్‌ఓలు తదిత రులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు



క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి



ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విడపనకల్లు జట్టు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం నియోజకవర్గస్థాయి క్రికెట్ మ్యాచ్‌లు, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాల్ బాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా సాగాయి. మ్యాచ్‌లను మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ కొండన్న, ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంఈఓ వెంకటరమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీలు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

విడపనకల్లు: విడపనకల్లుకు చెందిన వాలీబాల్ జట్టు జిల్లా స్థాయికి ఎంపికైంది. గురువారం ఉరవకొండలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు.నియోజకవర్గ స్థాయిలో లెవెల్లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విడపనకల్లు జట్టు విజయకేతం ఎగరవేసి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దేశాయ్ సిద్దార్థ, దేశాయ్ మున్నా, క్రీడాకారులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ సమస్యకు పరిష్కారం



గతంలో గరీబ్ నగర్‌లో రోడ్డుపై తాగునీటి పైపులైన్లు



ప్రస్తుతం ఇంటింటికీ కొళాయి ఏర్పాటు పనులు ముమ్మరంగా చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: ఒకటి కాదు...రెండు కాదు...ఏకంగా రెండు మూడు ప్రభుత్వాలు మారినా గరీబ్ నగర్‌లో సమస్య మాత్రం తీరలేదు. ఏకంగా కొన్నేళ్లుగా నడి రోడ్డుమీదే తాగునీటి పైపులైన్లు గుత్తలుగా ఉండటంతో వాహనాలు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలనీలో ఎన్నికలకు వచ్చిన ప్రతి ఒక్క పార్టీ నాయకుడు సమస్యను విన్నారే కానీ తీర్చిన దాఖలాలు లేవు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కళ్యాణదుర్గం కు రాగానే ప్రజా సమస్యలపై దృష్టి పెడుతున్నారు.

ఎన్నో ఏళ్ల సమస్యకు చెక్

గరీబ్ నగర్‌లో సుమారు 200 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నాయి. గతంలో టీడీపీ పాలకుల నిర్లక్ష్యంతో కాలనీ మొత్తం తాగునీటి పైపులైన్లు రోడ్డు మధ్యలోనే వేశారు. ఈ క్రమంలో కాలనీవాసులు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే పైపులైన్ల తో ప్రమాదాలకు గురయ్యారు. చాలామంది వృద్ధులు కింద పడి ఆసుపత్రులు పాలైన సంఘటనలు కూడా లేకపోలేదు. ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మెన్ జయం ఫణి తదితరులు ఎంపీ తలారి రంగయ్య దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ వెంటనే కాలనీలో పైపులైన్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో కాలనీలో కొత్త పైపులైన్ ఏర్పాట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సమస్య తీరనుండటంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాదచారులకు ఇబ్బందులు లేకుండా ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేయడంతో ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్యకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

నలుగురికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ఐదుకల్లు గ్రామ సమీపంలో గురువారం కళ్యాణదుర్గం నుంచి ఐదుకల్లుకు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

బ్రహ్మసముద్రంలో ఒకరికి..



గాయపడిన బసవరాజు

బ్రహ్మసముద్రం: మండలంలోని బుడిమేపల్లికి చెంది న బసవరాజు అనే వ్యక్తి గురువారం ఉదయం కు టుంబ సభ్యులతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లి పోయాడు. సాయంత్రం బ్రహ్మసముద్రం నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కనే ఉన్న గుంతలోకి దూసుకెళ్లడంతో తీవంగా గాయపడ్డాడు. గమనించిన వాహనదారులు వెంటనే 108కు సమాచారం అందించడంతో హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

పారదర్శకంగా కుల గణన సర్వే



రాయదుర్గంలో కుల గణన సర్వేను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి



వజ్రకరూరలో కులగణన నమోదు చేస్తున్న అధికారులు, వలంటీర్

రాయదుర్గంటౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణను సర్వే రాయదుర్గం పురపాలక సంఘంలో పారదర్శకంగా కొనసాగుతోంది. పట్టణంలోని 18 సచివాలయాల పరిధిలోని 32 వార్డుల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సర్వే ముమ్మరంగా చేపట్టారు. క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి సర్వేను పర్యవేక్షిస్తూ లోటుపాట్లు లేకుండా సర్వే జరిగేలా కృషి చేస్తున్నారు. పట్టణంలో మొత్తం 18,927 గృహాలు ఉండగా ఇప్పటిదాకా 14,922 గృహాల్లోని కుటుంబ సభ్యుల కులగణన సర్వే పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

వజ్రకరూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో కులగణన నమోదు చురుగ్గా సాగు తుంది. గురువారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో వల ంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కులగణన నమోదు నిర్వహించారు. వజ్రకరూరులో జరుగుతున్న కులగణన నమోదును ఎంపీడీఓ విజయలలిత పరిశీలించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ వలంటీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం!



ప్రమాదకరస్థితిలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్

కణేకల్లు: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఈ చిత్రం పరాకాష్టంగా నిలుస్తోంది. విద్యుత్ స్తంభానికి టాపింగ్ చానల్ ఊడిపోయి పిన్ ఇన్సులేటర్ డేంజర్ పొజిషన్‌లో ఉన్నా... అధికారులకు పట్టడం లేదు. స్తంభం గురించి పట్టించుకోండని మొరపెట్టుకొన్న పట్టించుకునే నాథుడు లేరని ప్రజలు వాపోతున్నారు. అత్యంత ప్రమాదకరంగా ఉన్న ఈ స్తంభం కణేకల్లు మండలంలోని సొల్లాపురం గ్రామంలోనిది. గ్రామంలోని దేవమ్మ గుడి వద్ద కోరి బసప్ప ఇంటికెదురుగా 11 కేవీ లైన్ ఉంది. ఈ విద్యుత్ స్తంభానికి కొన్ని రోజుల క్రితం టాపింగ్ చానల్ ఊడి పడిపోయింది. దీంతో విద్యుత్ వైర్లు పిన్ ఇన్సులేటర్లను లాగేస్తున్నట్లుగా ఉన్నాయి. దీనికితోడు ఫైబర్ నెట్ వారు సైతం కేబుల్‌ను పిన్ ఇను స్టే వైర్‌గా ఉపయోగించుకున్నారు. ఏ క్షణాన 11 కేవీ వైర్ తెగికింద పడుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. 11కేవీ విద్యుత్‌లైన్‌లో 11వేల కిలో ఓల్ట్స్ కరెంటు ఉంటుందని, ప్రమాదవశాత్తు వైర్ తెగి కింద పడితే ప్రాణాలు పోవాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ లైన్ సరి చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.